


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 08 నవంబర్ 2025 పేజీలు 05


## యావత్ భారతాన్ని ఏకం చేసిన "వందేమాతరం"

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య





**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వందేమాతరం గీతం

## దేశభక్తికి నిర్వచనం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

2లో



---

## జాతీయ గేయం దేశభక్తికి ప్రతీక

### - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గేయం వందే మాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షిషా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు.



మిగితా.. 2లో

### ఘనంగా సామూహిక

## వందేమాతరం

### గేయాలాపన వేడుక

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకించంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07న జాతీయ గేయం వందేమాతరం రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్ఫూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---


### జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద అర్హులైన

## వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం క్రింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లతో జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం అమలు, మీ - సేవా ధ్రువపత్రాలు, సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పెండింగ్, నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి వి టి జి లకు ఇండ్ల నిర్మాణం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగితా.. 2లో

## వందేమాతరానికి 150 ఏళ్ళు

### - వందేమాతర గేయాన్ని ఆలపించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ , నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వందేమాతర గేయాన్ని ఆలపించారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు జమాల్, పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, జప ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాతర్ల గణేష్,సుంకరి రాజేష్,శ్రీకాంత్ రెడ్డి,ఉదయ్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### హాకీ ఇండియా శతాబ్ది లోగోని

## ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**




దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం "హాకీ ఇండియా శతాబ్ది లోగో"ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు.

( మిగితా...2లో )

### టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో...

# మంచిర్యాలలో ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు

## -కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన నాయకులు

**మంచిర్యాల, నవంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, గడ్డం సత్య గౌడ్‌లు మాట్లాడుతూ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 28 అక్టోబర్ 1950లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. శ్రీలంక,నేపాల్, భూటన్ రాష్ట్రాలలోని సంఘాలతో సంబంధాలను సైతం కొనసాగిస్తూ విజయవంతంగా తమ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళ్లడం జరిగుతుందన్నారు. అనేక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు,తమ హక్కులను కాపాడుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి సాధన కోసం నిరంతరం




ఉద్యమాలు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని అన్నారు. వర్కింగ్ లకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కు అవుతుందని అన్నారు. రెండో విడతలల ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలా కోసం ఇండ్లు, స్థలాల కోసం సిద్ధం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు సింగరేణి ప్రాంతాల్లో




సింగరేణి క్వాటర్లను కేటాయించాలని, ఇతర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మంత్రికి, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చానకొండ శ్రీనాథ్,మడ్డి వేణుగోపాల్ గౌడ్,సభ్యులు నరసయ్య, వీరస్వామి, రాజేష్,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతం దేశభక్తికి నిర్వచనం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వందేమాతరం గీతం దేశభక్తికి నిర్వచనం అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషంగా ఉందని, స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ జీతం నిదర్శనమని అన్నారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడం ద్వారా దేశభక్తిని చాటుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గేయం దేశభక్తికి ప్రతీక

### - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వందే మాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వాలంతం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం




ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు.మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించిన కుటుంబాలకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అర్హత కలిగిన కుటుంబాల నుండి తహసిల్దార్లు దరఖాస్తులు స్వీకరించి సబ్ కలెక్టర్/ రాజస్వ మండల అధికారి కార్యాలయాలకు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో సుమారు 3 వేల కుటుంబాలు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు. మీ – సేవా కేంద్రాల ద్వారా వివిధ రకాల ద్రవపత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో నూతన మీ – సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిఫారసు చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా పివిటిజిలకు నివాస గృహాలు, ఇందిరమ్మ ఇండ్ల పనులలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పూర్తి చేసే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత పింఛన్ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, తహసిల్దార్లు పాల్గొన్నారు.



## అపరిచితులను నమ్మి మోసపోవద్దు...ఎస్సై రాధిక

**తలమడుగు నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్:**

ఎన్ని కష్టాలు వచ్చినా మీ జీవిత లక్ష్యాన్ని సాధించేవరకు సంతోషంగా



చదువుతూ ఉండాలని ఎస్సై రాధిక అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో పోరి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్, జీవిత మార్గదర్శలు, మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, చట్టాపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఆపదలు వచ్చినా వెంటనే 100 నంబర్ కి కాల్ చేయగలరని సూచించారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని ఎవరికి మీ వ్యక్తిగత నంబర్లు గాని ఓటీపీలు గాని ఇవ్వకూడదని మీ కుటుంబ సభ్యులకు ఎవరికైనా అపరిచితుల నుండి ఈ లింక్ క్లిక్ చేయండి డబ్బులు వస్తాయని మెసేజ్లు వస్తే వాటిని డిలీట్ చేయాలనే లేదా మాకు సమాచారం అందించాలని అలాంటి అపరిచితులు పంపే లింకులను టచ్ చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు ఉన్నారు.

## మండల పంచాయతీ అధికారిగా టి. శ్రీనివాస్

**కడెం,నవంబర్7, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం పంచాయతీ అధికారిగా టి శ్రీనివాస్ బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారీ శ్రీనివాస్ కు గ్రామ పంచాయతీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని వాటి పరిష్కరికి కృషి చేస్తానని అన్నారు. ఇందులో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



### హాకీ ఇండియా శతాబ్ది లోగోని

## ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో




భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోనూ హాకీ క్రీడలో పలువురు జాతీయస్థాయిలో ప్రతిభ చాటినట్లు గుర్తుచేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు.అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏ టి డి ఓ నిహారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com శనివారం 08 నవంబర్ 2025

## దేశభక్తిని పెంపొందించే విధంగా
# వందేమాతరం గీతాలాపన

**కాగజ్నగర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం ఈరోజు శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తో పాటు హాజరైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది. అందరూ దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం అనేకమందిలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని గర్వంగా ఆలపించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) పెద్దన్న, ఆర్ఐ (ఎం.టి.ఓ) అంజన్న, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోన్ నూతన ఎంపీఓ గా బాధ్యతలు చేపట్టిన జాడి జ్యోతి

**సోన్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నూతన ఎంపీఓ గా



జాడి జ్యోతి బాధ్యతలను చేపట్టారు. ఈమె గ్రూప్-2 లో ఉద్యోగము సాధించి ఎంపీవోగా బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన జాడి జ్యోతి కి ఎంపీడీవో సురేష్ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రకాష్, సోన్ పంచాయతి సెక్రటరీ లక్ష్మణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వ శిక్షణ పూర్తి చేసిన అడ్వకేట్ రాజలింగు

**రామకృష్ణాపూర్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన అడ్వకేట్ రాజలింగు మోతె, కేసుల పరిష్కారంలో మధ్యవర్తిగా వ్యవహరించేందుకు అవసరమైన 40 గంటల ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ - కాన్సిలియేషన్ ప్రాజెక్టు కమిటీ (ఎం సి పి సి) ఆధ్వర్యంలో, నిర్మల్ జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఈ నెల 2 నుండి 6 వరకు నిర్వహించబడింది.

## మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీ లో పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నాయకురాలు లావణ్య అధ్వర్యంలో నూతన మహిల కమిటీ ఎన్నుకోడం జరిగింది. పధి మ%శీ%ధి సబ్యులతో కమిటీ వేయబడింది. ఈయొక్క కమిటీ మహిళాల అకృతయాలపఇన గృహహింసా, మహిళాల హక్కులకే పోరాటం చేయాలనీ, కుల ధురహంకార హత్యాకి గురైన ఏ ఎస్ ఎఫ్ జిల్లాలో తలండి శరవాణి కుటుంబానికి న్యాయమ్ చేసి ఈ ఘటనాలో పాల్గొన్నా నింధితులను కటినంగా శిక్షించెంధుకు ఫాస్ట్రాక్ కోర్ట్ ఎర్పాటుచెసి శ్రావణి కుటుంబానికి రక్షణ కల్పించి ప్రభు త్వం తరపున ఆదుకోవలని పి ఓ డబ్ల్యూ స్త్రీ విముక్తి తర్పున డిమాండ్ చేస్తున్నాం ఈయొక్క నూతన కమిటీ సభ్యులు జిల్లా కన్వినార్ ఎస్. లావణ్య, కోకన్వినార్ రాజేశ్వరి, సరోజ, రమదేవి, రాజేశ్వరి, లావణ్య, రవళి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం

**శ్రీరాంపూర్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరం అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ జీఎం ఆఫీసులో....

శ్రీరాంపూర్ జీఎం ఆఫీసులో డిజీఎ(పి) అనిల్ కుమార్ అధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశం ప్రధాన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనయిందని, జాతీయ గుర్తింపు, పాలనకు ప్రతిఘటన యొక్క



స్పృహ పెరుగిందని, బలం, శ్రేయస్సు, దైవత్వం యొక్క స్వరూపంగా మాతృభూమిని ప్రార్థించే ఈ పాట, భారతదేశం యొక్క ఐక్యత, ఆత్మగౌరవం యొక్క మేల్కొలుపు స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణను ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు, జీఎం ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ ప్రెస్ క్లబ్ లో.....

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ లో వందేమాతరం జాతీయ గీతాలాపన కార్యక్రమం




నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బూపతి రవి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికి జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న గీతం వందేమాతర గీతామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజేశం, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీపతి రాములు, రామకృష్ణ , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు 23వ రాష్ట్ర
# మహాసభలను జయప్రదం చేయండిలి
### డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్లో జరిగే రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
### - జాడి వంశీ, తిర్యని మండల అధ్యక్షులు

**తిర్యాణి, నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

పిడిఎస్యు తీర్యని మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర 23వ మహాసభలు డిసెంబర్ 10,11,12 తేదీలలో ఖమ్మం లో జరిగే సభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం పోస్టర్లను సుంగాపూర్ గ్రామంలో విడుదలలి చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిపిడిఎస్యు తిర్యని మండల అధ్యక్షులు జాడి వంశీ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన వ్యతిరేక విధానాలనే నేడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అందులో భాగంగానే విద్యార్థులకు సంబంధించినటువంటి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్స్ దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 8800 కోట్లు పెండింగ్లో ఉన్నటువంటి పరిస్థితి ఉంది. వీటన్నిటిని కూడా సకాలంలో విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక




ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చిన్న చూపు చూస్తున్నటువంటి పరిస్థితి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వంలో చర్చలు నిర్వహించి సంపూర్ణ బంద్ ప్రకటించాక వారితో చర్చల పేరుతో కాలయాపన చేసి విడుదల చేస్తామన్నటువంటి బడ్జెట్ను విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థలను మూసివేసే స్థితిలో రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రైవేట్ విద్యా సంస్థలు మూసుకుని పరిస్థితి ఉంది. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంటున్నటువంటి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని చెప్పి ప్రగతిశీల పప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్యు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో లిపిడిఎస్యు జిల్లా నాయకులు జాడి వంశీ, మండల నాయకులు జగజంపులతరుణ్, దుర్గం లక్ష్మన్, చునర్కర్ దేవదాస్, జాడి సంతోష్, ఆనంద్ రావలి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంపై ఆసక్తి గల యువతి, యువకులకు ఇదే మా ఆహ్వానం

**లక్షెట్టిపేట, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

రాజకీయంపై ఆసక్తి గల యువతి, యువకులకు ఇదే మా ఆహ్వానం అంటూ తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి మేధావులు, ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు, యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి - అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.



## 16న నిర్మల్ జిల్లాలో చాత్తాద శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదిక

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

చాత్తాద శ్రీవైష్ణవ వివాహ పరిచయ వేదిక నవంబర్ 16న నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంఘ అధ్యక్షులు వకుళ లాభరణం మధుసూదన్ నిర్మల్ డివిజన్ అధ్యక్షులు దాస్యం కృష్ణ స్వామి వివాహపరిచయ వేదిక కన్వీనర్ వకలాభరం కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఖానాపూర్ డివిజన్ చాత్తాద వైష్ణవ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బండపాటి మనోహర్ స్వామి మంత్రరాజం దేవేందర్ తోపాటు సంఘ వ్యవస్థాపకులు పెరంబదూరి వెంకట్ నరసయ్యలను ఆహ్వానించారు వివాహ పరిచయ వేదికలో పాల్గొనే కుటుంబాలు 16 ఆదివారం ఉదయం 10గంటలకు 216 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు పాల్గొనే అబ్బాయి అమ్మాయిలకు సంబంధించిన చాత్తాదశ్రీ వైష్ణవ (సాతాని) బిసి-డి 28 కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి ఉండాలన్నారు కార్యక్రమం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ మున్సిపల్ కోర్టు కార్యాలయాల సమీపంలో ఉందన్నారు వివాహ పరిచయ వేదిక ఉదయం 12 గంటల నుంచి ప్రారంభించబడతాయని ఈ కార్యక్రమంలో పెళ్లిళ్లు కాబోయే అబ్బాయి అమ్మాయిలతో పాటు వారి తల్లిదండ్రులు సంబంధించిన బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు పూర్తి వివరాల కోసం 9347399485, 9849 881454 సెల్ నంబర్లను సంప్రదించాలని ప్రకటనలో కోరారు

# మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయండి

**- జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత- నెల రోజుల వ్యవధిలో 117 మొబైల్ ఫోన్లు తిరిగి సంపాదించిన బృందం - మొబైల్ దుకాణాలు, మొబైల్ రిపేరింగ్ దుకాణాలలో యజమానుల అనుమతి లేకుండా మొబైల్ ఫోన్‌లు కొనరాదు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత నెల రోజుల







వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 117 మొబైల్ ఫోన్‌లను తిరిగి రాబట్టడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 117 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి .ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో నాలుగు స్తంభాలాటతెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో యువతకు ప్రాధాన్యత

**- రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు శుక్రవారం ఆదిలాబాద్ ప్రెస్మీట్లో విలేకరుల సమావేశం లో ఆయన



మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు అన్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుంది అన్నారు. అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ యొక్క మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలి అన్నారు. రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఐఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్ ఆఫీసర్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్‌ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ట్రెజరర్ జాదవ్ వసంత్ రావు,అయన మాట్లాడుతూ.. ట్రైబల్ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించి, ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు రాథోడ్



అజయ్ లైవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు సిరికొండలో ఘనంగా వేడుకలు

**సిరికొండ, నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, జాతీయ గౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిరికొండ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలకించి దేశభక్తి స్ఫూర్తిని స్మరించుకున్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కూడా ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా దేశభక్తిని నింపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తుకారాం, డిప్యూటీ తహశీల్దార్ ఉపేంద్ర, రెవెన్యూ సిబ్బంది గణేష్, రాజేశ్వర్, ఉమాదేవి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు సేవించి ఆత్మహత్య

**కాసిపేట, నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్ :**

మద్యానికి బానిసై,తాగిన మైకంలో ఇంటిలో ఉన్న గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాసిపేట మండలంలోని ముత్యంపల్లిలో జరిగింది. మృతుడు మంద భీమయ్య (70) సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, అతని భార్య 13 సంవత్సరాల క్రితం చనిపోగా అప్పటినుండి భీమయ్య మద్యానికి బానిసై ఈనెల నాలుగవ తేదీన మద్యం మైకంలో ఇంటిలో ఉన్న గడ్డి మందు తాగగా, గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా 6 వ తేదీన చనిపోయినట్లు అతని అన్న మంద పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## వందేమాతర గీతం ఆలాపన

**కాసిపేట,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వందేమాతర గీతం 150 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా ఉదయం 10 గంటలకు వందేమాతర గీతం ఆలపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపిఒ సఫ్దర్ అలీ, పర్యవేక్షకులు లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, తిరుపతి, జగన్,ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించండి

**- ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్**

**సిరికొండ, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్ అన్నారు. సీరికొండ మండలోని జాకీర్ గూడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శు క్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని, కానీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 35 కుటుంబాలు ఉన్నప్పటికీ కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నారని, మిగతా పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్కూళ్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫార్ములు అందుబాటులో ఉన్నప్పటికైనా ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి చూపకపోవడం విచారకరమన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదివించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మండల అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. మండలంలోని 33/11 కెవి కొండాపూర్ సబ్స్టేషన్లో మరమత్తులు ఉండడం వలన మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించారని కోరారు.

## డోంగురి మహేష్ ను శాలువాతో సత్కరించిన తహసిల్దార్

కడెం,నవంబర్7, సూర్య మేజర్ న్యూస్ :

ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో మండల వాసి ప్రతిభ కనబరిచి నాయబ్ తహసీల్దార్ ఉద్యోగం సాధించడం జరిగింది. అయితే డోంగురి మహేష్ ను కడెం తహసీల్దార్ ఆర్ ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, యువత మహేష్ ను ఆదర్శంగా తీసుకుని విజయాలు సాధించాలని తహసీల్దార్ ప్రభాకర్ అన్నారు. ఇందులో కార్యాలయ సిబ్బంది, గ్రామపాలన అధికారులు పాల్గొన్నారు.

## చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలి

**- నవంబర్ 23న ఉట్నూర్‌లో 'చలో ఉట్నూర్' బహిరంగ సభ**

**సిరికొండ, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీజాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 23న ఉట్నూర్‌లో జరగనున్న 'చలో ఉట్నూర్' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తులం దెబ్బ మరియు ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిరికొండ మండలంలో శుక్రవారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. 'ఆదివాసీ బచావో %-% లంబాడా హటావో' అనే ప్రధాన నినాదంతో గత ముప్పై సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఆదివాసీ నాయకులు, ఈసారి ఉట్నూర్‌ను కేంద్రంగా చేసుకుని 'ధర్మయుద్ధం' పేరిట మహాసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంఘాలు, నాయకులు, ప్రజలు భారీగా తరలి వచ్చి పాల్గొని ఆదివాసీల హక్కుల కోసం తమ ఐక్యతను చాటాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా ఉద్యమాల గడ్డగా పేరుపొందిందని, అలాంటి నేలపై జరిగే ఉట్నూర్ సభను అతి భారీగా విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదోరావ్, రీమ్మ సార్మెడి అమృత్ రావ్, విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు నాగోరావ్, హనుమంతుడు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 08 నవంబర్ 2025

## మధ్యవర్తిత్వ శిక్షణ పూర్తి చేసిన అడ్వకేట్ రాజలింగు

**రామకృష్ణాపూర్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన అడ్వకేట్ రాజలింగు మోతె, కేసుల పరిష్కారంలో మధ్యవర్తిగా వ్యవహరించేందుకు అవసరమైన 40




గంటల ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ %ఢ% కాన్సిలియేషన్ ప్రాజెక్టు కమిటీ (ఎం సి పి సి) ఆధ్వర్యంలో, నిర్మల్ జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఈ నెల 2 నుండి 6 వరకు నిర్వహించబడింది.

## శ్రీరాంపూర్ జియం కార్యాలయంలో సింగరేణి ఉద్యోగులకు షీ టీం పై అవగాహన సదస్సు

**శ్రీరాంపూర్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగులకు షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ వారు పని చేస్తున్న పని స్థలాలలో ఎటువంటి ఇబ్బంది ఉన్నా కూడా నిర్భయంగా సింగరేణి సంస్థలో ఉన్న ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ వారికి నిర్భయంగా తెలియజేయవచ్చని ఎవరైనా పని స్థలాలలో వారికి ఇబ్బంది కలిగించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సంస్థ ఎల్లవేళలా ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోన్ షి టీమ్ ఎస్.ఐ. హైమ, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ మాట్లాడుతూ.... మహిళల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. మహిళలను బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే డయల్ 100 లేదా షీ టీం నెంబర్ 6303923700 కు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రయాణాలలో మహిళలు ఏదైనా ఇబ్బంది ఉంటే అందరూ తప్పనిసరిగా(టి షేఫ్) ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోవాలని, అనుమానాస్పద కాల్స్ /నంబర్లపై రిపోర్ట్ చేయాలని, అధిక రాబడి పథకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత/బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, వాట్సాప్ ద్వారా మీకు తెలియని వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అని మాట్లాడితే వాడు సైబర్ నేరగాడే అని గుర్తించాలని, తెలియని వెబ్సైటు లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తున్నారని, దయచేసి ఆలా చేయవద్దని, తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపి లు పెట్టుకోవద్దు అని చెప్పారు. తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం ట్రెజరర్ పద్మ, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, లా అధికారులు మల్లేష్, ప్రబంధిత, ఐ ఈ డి అధికారి సంగీత, సీనియర్ పిఓ కాంతారావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, షి టీమ్ సిబ్బంది, సింగరేణి మహిళా ఉద్యోగులు, సింగరేణి ఉన్నత పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - కేమసారం తిరుపతి రాష్ట్ర అధ్యక్షుడు

**శ్రీరాంపూర్, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వాలు మారుతున్న తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఎరుకల కులస్తులు సమాజంలో ఎన్నో రకాలుగా వివక్షతకు గురవుతున్నారని, వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం నస్పూర్ లోని కలెక్టరేట్ ముందు జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఒక రోజు దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



ఆయన పాల్గొని మాట్లాడారు. ఎరుకల, పందుల పెంపకం దారుల హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. సమాజంలో ఎన్నో రకాలుగా వివక్షతకు గురవుతున్న ఎరుకల కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనిఎరుకల కులస్తుల సంక్షేమం కోసం పందుల పెంపకందారులకు ప్రతి కుంటుంబానికి 5 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. కార్పొరేషన్, మున్సిపల్ పరిధిలో పందులను చంపారని, పందుల యజమానులకు కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. శాస్త్రీయ పద్ధతిలో వందుల పెంపకం కోసం ప్రభుత్వమే శిక్షణ ఇప్పించి 100% సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఎరుకల మహిళకు రూ. 2500 ఇవ్వాలన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో నిర్మించియున్న షట్టర్లలో పంది మాంసం దుకాణం కోసం 10 షటర్లు కేటాయిస్తూ, ఇండ్లు లేని ప్రతి ఎరుకల కుటుంబానికి 100 గజాల స్థలం కేటాయించి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. బ్యాంకులతో సంబంధం. లేకుండా రూ. 10 లక్షల ఋణాలు మంజూరు చేస్తూ, జిల్లా కేంద్రంలోని ఏకలవ్య కమ్యూనిటీ హాల్ కు10 గుంటల స్థలం కేటాయించాలని కోరారు జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్య అందించాలని కోరారు. ప్రతి ఎరుకల మహిళా గ్రూపు సంఘానికి 10 లక్షల రూ.లు వడ్డీ లేకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రత్యేక ఎస్.టి. కమీషన్ ను ఏర్పాటు చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఎరుకల నిరుద్యోగికి 100% సబ్సిడీతో ఆటోలు ఇప్పించాలని అన్నారు. అలాగే వివిధ శాఖలో వున్న ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రెవెల్లి ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉండ్రాల రవి, జిల్లా ఉపాధ్యాక్షులు ఉండ్రాల అశోక్, జిల్లా కోశాధికారి దుగ్యాల సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శ దుగ్యాల సుభాష్, జిల్లా ప్రచార కార్యదర్శి జగన్నాథుల సంతోష్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు దుగ్యాల రవి కుమార్, చెన్నూర్ మండలాధ్యక్షులు జగన్నాథుల బాపు, కోటపల్లి మండలాధ్యక్షులు ఉండ్రాల సంతోష్, వేములపల్లి మండలాధ్యక్షులు జగన్నాథుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ సిల్క్ మిల్లును ప్రైవేటు సంస్థలకు అమ్మి స్థానికుల పొట్ట కొట్టద్దు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: సిపిఐ (ఎం)

**కాగజ్నగర్,నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నూతన పరిశ్రమ స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ లో నాలుగు దశాబ్దాల క్రితం సర్ సిల్క్ మిల్లు మూతపడింది. ఈ మిల్లు మూసివేతతో అప్పట్లో సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున



పడ్డారు. ప్రస్తుతం ఈ మిల్లు స్థలాన్ని ఈ వేలం వేయనున్నట్లు అఫిషియల్ లిక్విడేటర్, ప్రతినిధులు కాగజ్ నగర్ లోని పలు చోట్ల బ్యానర్లు కట్టారు. పలు పత్రికలలో వార్తలు కూడా వచ్చాయి. ఈ మిల్లు స్థలాన్ని వేలం వేస్తే ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి వారి వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉంది. కావున ఈ స్థలాన్ని ప్రభుత్వమే అఫిషియల్ లిక్విడేటర్ నుండి కొనుగోలు చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఈ స్థలాన్ని కొనుగోలు చేసి ఇక్కడ ఒక పరిశ్రమ స్థాపిస్తే కాగజ్ నగర్ పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉ పాధి కల్పించినట్లవుతుంది అలాగే పిల్లల ఆట స్థలానికి గ్రౌండ్ కు ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతుంది. ఇదే సమయంలో పలుసార్లు ఎన్నికల సమయంలో స్థానిక నాయకులు మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలంలో నూతన పరిశ్రమ స్థాపించేందుకు కృషి చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని హామీలు కూడా ఇచ్చారు. కావున స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తేవాలని కోరుతున్నాను. ఈ ప్రాంత ఉన్నతాధికారిగా మీరు మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ మిల్లు స్థలం ప్రభుత్వమే కొనుగోలు చేసి, అక్కడ నూతన పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుతున్నామని సిరిపూర్ నియోజకవర్గ సిపిఐ (ఎం) నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కుశన రాజన్న, టెకానంద్, దుర్గం దినకర్ పాల్గొన్నారు.

## ఆధునిక సదుపాయాలతో సెక్యూరిటీ కార్యాలయాలు

### - ప్రారంభించిన ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్

**శ్రీరాంపూర్, నవంబర్ 07, సూర్యా మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో సెక్యూరిటీ విభాగంలో రూ.15 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఆఫీస్ కార్యాలయం, సెక్యూరిటీ అధికారి కార్యాలయం, మేల్ సెక్యూరిటీ గార్డుల విశ్రాంతి గది, ఫిమేల్ సెక్యూరిటీ గార్డుల విశ్రాంతి గదులను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంస్థ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని, సెక్యూరిటీ విభాగ ఉద్యోగులు సంస్థ ఆస్తులను రక్షించడంలో, పారదర్శకంగా విధులు నిర్వహించడంలో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా వారికి మెరుగైన వసతులు కల్పించడం సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని, ఈ ఆధునీకరించిన కార్యాలయాల ప్రారంభం కూడా ఆ దిశగా తీసుకున్న మరొక అడుగు అని, సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కృషి చేయాలని, సెక్యూరిటీ విభాగ సిబ్బంది శ్రీరాంపూర్ ఏరియాలో కంపెనీ ఆస్తుల పరిరక్షణలో చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎస్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం ట్రెజరర్ పద్మ, ఏటీఎం ఫైనాన్స్ బీభత్స, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎం లు రాజన్న, హరి నారాయణ, మల్లయ్య, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, పిట్ కార్యదర్శి మల్లికార్జున్, ఇన్స్పెక్టర్లు రామ్ రెడ్డి, రాజన్న, సెక్యూరిటీ విభాగ ఉద్యోగులు, మహిళా సెక్యూరిటీ ఉద్యోగులు ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

